# ఇద్దరు చిన్నారుల అదృశ్యం కలకలం




మిగతా 2లో..


# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం, 26 ఆగస్టు-2026 balagamtv100@gmail.com పేజీలు-8


# ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం



మిగతా 2లో..

## 22ఎ భూములపై సిట్టింగ్
# జడ్జితో విచారణ

- బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్



హైదరాబాద్, ఆగస్టు 25: మొత్తం 22ఎ నిషేధిత భూముల అక్రమాలపై తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అసలు ఈ భూములను ఎవరు నిషేధిత జాబితాలో పెట్టమన్నారో నిజాలు బయటపడాలని బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలని, నిషేధిత జాబితాను వెబ్‌సైట్‌లో ఎందుకు బ్లాక్ చేశారో సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజల భూములతో చెలగాటమాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి తక్షణమే బర్తరఫ్ చేయాలని కోరారు. బాధితుల పక్షాన నిలబడి సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తామని, సభను స్తంభింపజేసి అయినా బాధితులకు న్యాయం జరిగేలా పోరాడతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తమ్ముడికి మాత్రం వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కట్టబెడతారని, సామాన్య ప్రజల ఆస్తులను మాత్రం 22ఎలో పెట్టి ఇబ్బందుల పాలు చేస్తారని హరీశ్ రావు విమర్శించారు. చివరికి అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్, సీఎం ఇల్లు కూడా 22ఎ నిషేధిత జాబితాలోనే ఉన్నాయంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎంత అధ్వాన్నంగా

మిగతా 3లో..

# కొండా సురేఖ, చిన్నారెడ్డిల ఔట్ ?

- ఆ ఇద్దరిపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం
- నివేదికలో కఠిన చర్యలకు సిఫార్సులు
- పిసిసి చీఫ్‌కు నివేదిక అందించిన మల్లు రవి
- కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరణ
- కేంద్ర కమిటీ తీసుకునే నిర్ణయాలను బట్టి చర్యలు
- సమావేశంలో క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ మల్లు రవి





హైదరాబాద్, ఆగస్టు 25 : కాంగ్రెస్‌లో రెండు వికెట్లు పడబోతున్నాయి. కాంగ్రెస్ క్రమశిఓణు ఉల్లంఘించిన ఇద్దరు నేతలను ఆయా పదవుల నుంచి తొలగించబోతున్నారు. పిసిసి క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉండబోతున్నాయని తెలుస్తోంది. ఈ కక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. మొత్తంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. బీసీ సంక్షేమ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డిలను వారి పదవుల నుంచి తక్షణమే తప్పించాలని కమిటీ తన నివేదికలో స్పష్టంగా

మిగతా 3లో..

## సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై
# వివరణ ఇవ్వాలి

- ఎందుకు అమెరికా పర్యటనో వివరంగా చెప్పాలి
- మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి
- నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ



న్యూఢిల్లీ,ఆగస్ట్25 : అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు. అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు. ముఖ్య మం త్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు. ఇది సాధారణ పక్రియ.. ఇం దులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యనించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మామ్దానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో

మిగతా 3లో..

# పల్లె పల్లెకు ప్రజాపాలన.. పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమం



- గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులకు దిక్కేలేదని విమర్శ

మిగతా 3లో..

## త్వరత్వరగా మూసీ
# భూసేకరణ

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ
- అధికారుకు సిఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్, ఆగస్టు 25: మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవా లని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్ట్‌ల కు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు.

మిగతా 3లో..

## విద్యార్థుల జీవితాలతో
# ఆటలొద్దు



- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి
- సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు
- ఎంపి ఈటలె రాజేందర్ విమర్శలు
- దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం

హైదరాబాద్, ఆగస్టు 25: 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే

మిగతా 3లో..

# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

- నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి
- ప్రతి ఒక్కరికి పని కల్పంచి ఆదుకోవాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

మిగతా 3లో..

# క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్



- నిర్మాణానికి వడివడిగా అడుగులు
- 15 నియోజకవర్గాల్లో టెండర్ పక్రియ పూర్తి
- ఈ నెల 27 నుంచి 30 వరకు పారదర్శకంగా లక్కీడ్రా
- మరో 4 నియోజకవర్గాల్లో దరఖాస్తులకు ఆహ్వానం
- సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ
- రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి

మిగతా 3లో..

## శాసన వ్యవస్థలో కమిటీలకు
# ఎంతో ప్రాధాన్యతమ

- సూచనలు, సలహాల్లో కమిటీలదే కీలక భూమిక
- పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలి
- శాసనమండలి కమిటీల సమావేశంలో గుత్తా, గడ్డం, ప్రసాద్‌ల సూచన




హైదరాబాద్,ఆగస్ట్25 : శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు, సిఫారసులు చేయడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో షెడ్యూల్ తెగల వారికి సబ్సిడీ పథకాలు అమలు కాక లబ్దిదారులు నేటికీ సబ్సిడీ పేపర్లను పట్టుకొని తిరుగుతున్నారు. అలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులపైన ఉన్నదన్నారు. గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయి లో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార మార్గాలను సూచించాలి. కమిటీల సభ్యులు ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... లెజిస్లేటివ్ కమిటీలు

మిగతా 3లో..

# సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టండి

- సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టండి
- వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి
- ఎల్‌నినో ప్రభావంతో పంటల మార్పిడి జరగాలి
- నీట్ పరీక్ష పక్కాగా జరిగేలా చర్యలు
- కలెక్టర్లకకు సిఎస్ సంజయ్ జాజు దిశానిర్దేశం



హైదరాబాద్,ఆగస్ట్25 : సీజనల్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికా రులకు సీఎస్ సంజయ్ జాజు సూచించారు. వర్షాలు, వరదలు నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, ప్రజలకు అవసరమైన సేవలు, నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఆయా అంశాలపై చేపడుతున్న చర్యలను కలెక్టర్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇక నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సీఎస్ ప్రత్యేకంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక వసతులు, భద్రత, విద్యుత్, తాగు నీరు, పారిశుద్ధ్యం, రవాణా తదితరత అంశాలపై అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ఈ ప్రవేశపరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో పంట మార్పిడి విధానాలపై రైతులను మరింత చైతన్యపరిచి వ్యవసాయసాగుకు అనుసరించాల్సిన నూతన విధానాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల వారీగా సీజనల్ పరిస్థితులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై సీఎస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

# నగరంలో నకిలీ వైద్యుల దందా

### 11మందిని అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్



హైదరాబాద్, ఆగస్టు 25 : హైదరాబాద్ నగరంలో నకిలీ వైద్యుల ముఠాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్ల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఏకంగా 11 మంది నకిలీ డాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల పేరుతో సృష్టించిన నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లను అడ్డుపెట్టుకుని, వీరు నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో ఏకంగా క్లినిక్‌లు తెరిచి ప్రాక్టీస్ చేస్తున్నారు. ఎటువంటి అర్హత లేకపోయినా రోగులకు అల్లోపతి వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. వీరు నగరంలో ఎక్కడెక్కడ క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు? ఏయేవిశ్వవిద్యాలయాల నుంచి నకిలీ సర్టిఫికెట్లు పొందుపరిచారు? రోగులకు ఎలాంటి వైద్యం, మందులు అందిస్తున్నారు? అనే కీలక అంశాలపై పోలీసులు ప్రస్తుతం లోతుగా విచారణ జరుపుతున్నారు. అర్హత లేని నకిలీ వైద్యుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.నకిలీ ధ్రువపత్రాలతో వీరంతా వైద్యులుగా చలామణి అవుతున్నారు. ఇలా 11 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలో ప్రత్యేక ఆపరేషన్ పేరిట పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సెలైన్లు, ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నట్లు గుర్తించినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. పారామెడికల్ కోర్సు చేసిన ఓ మహిళ అనుమతులు లేకుండా నాలుగేళ్లుగా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన 11 మంది నకిలీ వైద్యులను అదుపులోకి తీసుకుని మందులను స్వాధీనం చేసుకున్నారు.

# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

### నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి

### ప్రతి ఒక్కరికి పని కల్పించి ఆదుకోవాలి

### అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క





హైదరాబాద్, ఆగస్టు 25 : రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టా÷-గ్గ÷ట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశర చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఔఓఓ÷ూ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశర చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశిరచారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశిరచారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం



- స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 25 : దేవాదుల ప్రాజెక్టును ఏడాదిలోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు జలసౌధలో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన సమీక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా సమీక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్యను గుర్తించకుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్య ఎక్కడ ఉందో ముందుగా గుర్తించాలి.. కారణాన్ని విశ్లేషించాలి.. పరిష్కారాన్ని ఖరారు చేసి అమలు చేయాలి. ఫలితం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షించాలి. దేవాదుల పూర్తి విషయంలో ఎలాంటి కాలయాపనకు తావులేదుఅని మంత్రి స్పష్టం చేశారు

# పల్లె పల్లెకు ప్రజాపాలన..





- పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమం
- గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులకు దిక్కేలేదని విమర్శ

సిద్దిపేట,ఆగస్టు 25 : బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా అర్హులకు అందలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం సైదాపూర్ మండలంలోని పలు గ్రామాలలో 'పల్లె పల్లెకు ప్రజాపాలన.. పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమంలో భాగంగా సర్వాయిపేట, పెరిక పల్లి, గొల్లగూడెం, ఆకునూరు, వెంకటేశ్వర్ల పల్లి గ్రామాలలో పర్యటించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. ప్రజా పాలనలో రైతు సంక్షేమంతో పాటు, రాష్ట్రంలో అనేక వినూత్న పథకాలను అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు, పేదలకు సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పంటి కార్యక్రమాలను చేపడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతంగా పనిచేస్తుందన్నారు.అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరిగింది. అర్హులైన లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో 8 ఇందిరమ్మ ఇళ్లు పూర్తవడం, రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల ద్వారా లబ్ది చేకూరడం జరిగింది. గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, తాగునీరు, వాటర్ ఎలాంట్, పంచాయతీ భవనం తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిం చాలని అధికారులకు సూచించడం జరిగింది. జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించడం జరిగింది. వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలని పిలుపునివ్వడం జరిగింది. గొల్లగూడెం గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచులు స్వరూప, బాబిత, మౌనిక, స్వతంత్ర, చంద్రయ్య, మండల డివిజన్ జిల్లా స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి : కలెక్టర్

భువనగిరి,ఆగస్టు 25 : ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ ఏపూరి భాస్కరరావు పేర్కొన్నారు. భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ పంచాయితిలో వనమహోత్సవము కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వన మహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. డీఆర్డీడీవో నాగిరెడ్డి, డీయఫ్‌వో సుధాకర్ రెడ్డి, సీఈవో జడ్పీ శోభారాణి, డీపీవో శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస రావు, గ్రామ సర్పంచి ర్యాకల సంతోష తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అనేక లాభాలు

### జిల్లా ఉద్యాన అధికారి రాజ్ కుమార్

మహబూబ్‌నగర్,ఆగస్టు 25 : రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని జిల్లా ఉద్యాన అధికారి రాజ్ కుమార్ సూచించారు. మంగళవారం ధరూర్ మండలం మన్నపురం శివారులో ఆయిల్ పామ్ పంటసాగు చేస్తున్న రైతు జే. వెంకటేశ్వర రెడ్డి పొలంలో మొక్కలు నాటారు. ప్రభుత్వం రాయితీలతో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహిస్తున్నదని ఆయన సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధికారి కరుణ, మండల ఉద్యాన అధికారి శైలజా రెడ్డి, రైతు మన్నపురం యువరాజు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు రైల్వే దొంగల అరెస్ట్

నెల్లూరు,ఆగస్ట్25 : రైళ్లలో ప్రయాణికుల బ్యాగులు, బంగారు ఆభరణాలను చోరీ చేస్తున్న ముగ్గురు నిందితులను రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లాలో గూడూరు, నెల్లూరు రైల్వే పోలీసుల ప్రత్యేక బృందాలు నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్‌లో వీరిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన వారిలో ఒకే కుటుంబానికి చెందిన తాల్లూరు అనిల్ కుమార్, సునీల్‌తో పాటు షేక్ కాలేషా ఉన్నారు. వీరు రైళ్లలో ప్రయాణికుల బ్యాగులను ఎత్తుకెళ్లడంతో పాటు బంగారు ఆభరణాలను స్నాచింగ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 3 బ్యాగ్ లిఫ్టింగ్, 5 స్నాచింగ్ కేసులకు సంబంధించిన చోరీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 8 కేసులకు సంబంధించి 104.248 గ్రాముల బంగారం, 180 గ్రాముల వెండి పట్టుబడింది. వీటి విలువ సుమారు రూ.13.65 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులపై గతంలోనూ నాలుగు దొంగతనం కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు.

# ఇద్దరు చిన్నారుల అదృశ్యం కలకలం

- ఘట్కేసర్‌లో నిందితుడిని పట్టుకున్న పోలీసులు




హైదరాబాద్, ఆగస్టు 25 : నగరంలోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు చిన్నారుల అదృశ్యం తీవ్ర కలకలం రేపింది. అయితే గంటల వ్యవధిలోనే చిన్నారుల మిస్సింగ్ కేసును పోలీసులు ఛేదించడంతో కథ సుఖాంతమైంది. గచ్చిబౌలిలోని రాఘవ ప్రాజెక్ట్ లేబర్ క్యాంప్ నుంచి ప్రమీలా ముర్ము (4), సంగీత (3) అనే ఇద్దరు చిన్నారులు కనిపించకుండా పోయారు. సహోద్యోగి చాకు సోరెన్.. చిన్నారులను దుకాణానికి తీసుకెళ్తానని చెప్పి తీసుకెళ్లాడు. అయితే ఎంతసేపటికీ వారు తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినప్పటికీ పిల్లల ఆచూకీ లభించలేదు. అర్ధరాత్రి అయినా చిన్నారులతో పాటు చాకు సోరెన్ కూడా తిరిగి రాకపోవడంతో సోమవారంరాత్రి ఒంటి గంట ప్రాంతంలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ పుటేజ్ ఆధారంగా నిందితుడిని ఘట్కేసర్ రైల్వే స్టేషన్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆపై చిన్నారులను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. గంటల వ్యవధిలోనే పిల్లల ఆచూకీ లభించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ.. పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఫీజులే చెల్లించరు..విదేశీ విద్య ఎలా వస్తుంది

- లక్షలాది విద్యార్థుల మానసిక క్షోభ అర్థం కావడం లేదా
- ఫీజు చెల్లింపుల సిఎం రేవంత్ రెడ్డిపై బండి విమర్శలు



హైదరాబాద్, ఆగస్టు 25 : ఫీజు రీయిం బర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతు న్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర మం త్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లక్షలాది మంది విద్యార్థులు పడుతున్న మానసిక క్షోభ సీఎంకు పట్టదా అని నిలదీశారు. 'సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు.. విద్యార్థులకు చేస్తున్న అవమానాలు కనిపించడం లేదా? ఫీజు బకాయిలు అడిగితే కాలేజీ యాజమాన్యాలను బెదరించడం తప్ప కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమిటన్నారు. ఫీజు రీయింబర్స్ బకాయిల వల్ల దళిత, గిరిజన, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా పట్టదా? ఇందిరమ్మ రాజ్యమంటే దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉన్నత విద్యకు దూరం చేయడమేనా? వన్ టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది?' అంటూ బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. మామిలిచ్చి మోసం చేయడంలో బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతున్నారని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. తక్షణమే రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే బీజేపీ స్టేట్ చీఫ్ రాంచంద్రరావు 'ఫీజు బకాయి-బీజేపీ లడాయి' దీక్ష చేపట్టారని చెబుతూ.. ఆయన 'దీక్ష'కు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి దీక్షకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తున్నారన్నారు. రాంచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచే దాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# హైదరాబాద్ నగర శివార్లలో అక్రమ పాన్ మాసాల తయారీ

### గుట్టు రట్టు చేసిన జిఎస్టీ అధికారులు

### పాన్ మసాలాలతో 160 కోట్ల జిఎస్టీ ఎగవేత

### కీలక నిదితుడిని అరెస్ట్ చేసిన అధికారులు

హైదరాబాద్,ఆగస్ట్25 : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో అక్రమ పాన్‌మసాలా, పొగాకు తయారీ కేంద్రం గుట్టును సెంట్రల్ జీఎస్టీ అధికారులు రట్టు చేశారు. హైదరాబాద్ నగర శివార్లలో ఓ షెడ్‌లో రహస్యంగా వీటిని అక్రమంగా తయారీ చేస్తున్నట్లు వారికి సమాచారం అందింది. ఈ సందర్భంగా కీలక వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడిని హైదరాబాద్ ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. అతడికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీని కోర్టు విధించింది. ఆగస్టు 20వ తేదీన ఈ కేంద్రంపై సీజీఎస్టీ అధికారులు దాడులు నిర్వహించారు. సుమారు 5,500 కిలోల ప్యాక్ చేసిన పాన్ మసాలా, పొగాకు నిల్వలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 76 లక్షల విలువైన సరుకును సీజ్ చేశారు. ఈ దాడుల్లో 2,015 కిలోల పాన్ మసాలా మిశ్రమంతోపాటు 810 కిలోల పొగాకు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా 40 ఎఫ్ఎఫ్ఎస్ ప్యాకింగ్ యంత్రాలను సీజ్ చేశారు. కేంద్రంలో 56 మంది కార్మికుల పని చేస్తున్నట్లు గుర్తించారు. పలు బ్రాండ్లతో పాటు పేరు లేని పాన్ మసాలా, జర్దాను తయారీ చేస్తున్నట్లు సీజీఎస్టీ అధికారులు కనుగొన్నారు. ఈ అక్రమ ఉత్పత్తుల రవాణాకు వినియోగిస్తున్న రెండు వాహనాలు సీజ్ చేశారు. భారీగా ప్యాకింగ్ మెటీరియల్‌తోపాటు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇక జీఎస్టీ, హెచ్ఎస్ఎన్ఎస్ సెస్, కేంద్ర ఎక్సైజ్ సుంకం చెల్లించకుండా ఈ ఉత్పత్తుల విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు పన్ను, సెస్ ఎగవేత విలువ సుమారు రూ.160 కోట్లుగా గుర్తించామని వివరించారు. యంత్రాల సంఖ్య, సామర్థ్యం, నిల్వలు, సిబ్బంది వివరాల ఆధారంగా పన్ను ఎగవేత అంచనా వేసినట్లు సీజీఎస్టీ అధికారులు తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండానే ఈ పాన్‌మసాలా, పొగాకు ఉత్పత్తులను నిందితులు తయారీ చేస్తున్నారని సీజీఎస్టీ అధికారులు చెప్పారు.

# అంచెలంచెలుగా ఎదిగిన కరుణాకర్

### ఐపిఎస్ ప్రమోషనం కొట్టడంతో గ్రామస్థుల హర్షం



కడప,ఆగస్ట్25 : కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన పుల్ల కరుణాకర్ ఐపీఎస్ హోదా పొందారు. 2009 సంవత్సరంలో గ్రూప్ -1కు ఎంపికై కడప జిల్లా ప్రొద్దుటూరులో 2010 సంవత్సరంలో డీఎస్పీగా విధుల్లో చేరారు. అనంతరం వివిధ జిల్లాల్లో డీఎస్పీగా, 2017లో అదనపు ఎస్పీగా పదోన్నతి పొందారు. వివిధ శాఖల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 2021 సంవత్సరంలో ఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన.. హైదరాబాద్‌లో డీసీపీ (ట్రాఫిక్)గా విధులు నిర్వర్తించారు. పలు జిల్లాల్లో నాన్ కేడర్ ఎస్పీగా కీలక బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఇంటెలిజెన్స్ ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సోమవారం కేంద్ర హోం శాఖ రాష్ట్రంలోని పలువురు నాన్ కేడర్ ఎస్పీలకు ఐపీఎస్ హోదా కల్పించగా.. వారిలో కరుణాకర్ ఒకరు. ఎంతో కష్టపడి డీఎస్పీ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఐపీఎస్‌గా ఎదిగిన ఆయన ప్రతిభను ఉప్పల్ గ్రామస్థులు, కుటుంబసభ్యులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా సాధికారతపై లఘు చిత్రం

హైదరాబాద్,ఆగస్ట్25 : మహిళా సాధికారత ఇతివృత్తంగా నిర్మించిన లఘు చిత్రాన్ని మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి దనసారి అనసూయ సీతక్క ఆవిష్కరించారు. ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన ఆడపిల్ల ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, ఆఖరుకు తనకు ఉన్న లంగ్ కాన్సర్ ను కూడా జయించి సాధించిన ఇతివృత్తంతో సచివాలయం అధికారి, రచయిత, దర్శకుడు తిరుపతి పటేల్ చిత్రికరించారు.దర్శకుడు తిరుపతిని మంత్రి అభినందించి సన్మానించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శృతి ఓజ, ఆస. సురేష్ కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ, ఆఫీసర్స్ ప్రెసిడెంట్, సెక్రటేరియట్, బపబి లలిత కుమారి, అసిస్టెంట్ సెక్రటరీ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, శ్రీ నరేష్ ఖఖీక్ష, ఆస. సాయి ఆచార్య స్వాధ్యాయ ఫౌండర్ దర్శకుడిని అభినందించడం జరిగినది.

## (మొదటిపేజీ తరువాయి)

## కొండా సురేఖ, చిన్నారెడ్డల ఔట్ ?

సిఫార్సు చేసినట్లు సమాచారం. వీరిద్దరి వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలు , శైలి వల్ల పార్టీకి మాత్రమే కాకుండా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల్లో తీవ్ర చెడ్డపేరు వస్తోందని కమిటీ తన నివేదికలో కుండబద్దలు కొట్టింది. సీనియర్ నాయకులుగా ఉండి పార్టీ రహితమైన, వివాదాస్పద రీతిలో ప్రవర్తించడం వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పదవుల నుంచి తొలగించాలని సిఫార్సు.. అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఐక్యతను కాపాడటానికి, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడింది. అందుకే మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని, అలాగే చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించాలని సిఫార్సు చేస్తూ ఉన్నత స్థాయికి నివేదికను పంపినట్లు తెలుస్తోంది. క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన ఈ కీలక నివేదిక కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ అధిష్టానం ఏ విధమైన కఠిన నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నెలకొంది. నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ గౌరవాన్ని దెబ్బతీసే పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ మాట్లాడవద్దన్నారు. అన్ని అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చాం. హద్దులు దాటిన నేతలందరికీ స్పష్టమైన హెచ్చరిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉండాలని నివేదిక ఇచ్చాం అన్నారు. అందులో ఏముందో ముందే చెబితే అధిష్ఠానం నుంచి నాకు నోటీసులు వస్తాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎవరూ బయటపెట్టొద్దని ప్రధానంగా నివేదికలో పేర్కొన్నాం. కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యక్తిగతంగా కలవలేదు. గాంధీభవన్‌లో వివరణ లేఖ ఇచ్చి వెళ్లారు. ఈ నివేదికను సీఎం రేవంత్‌కు ఇవ్వలేదు. పార్టీకి సంబంధించిన విషయం కాబట్టి పీసీసీ అధ్యక్షుడికి అందజేశాం. ఈ విషయంలో ఊహాజనిత అంశాలు ప్రచారం చేయొద్దని మల్లు రవి అన్నారు. అయితే కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పీసీసీ అధ్యక్షుడికి సమర్పించిన నివేదికలో క్రమశిక్షణ కమిటీ పలు సిఫార్సులు చేసినట్లు సమాచారం. పార్టీ నియమాలను కొండా సురేఖ ఉల్లంఘించడం ఇది మూడోసారి. ఇంకా ఉపేక్షిస్తే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని, సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని సిఫార్స్ చేసినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతగా ఉన్న చిన్నారెడ్డి పార్టీలో సుదీర్ఘకాలం ఎన్నో పదవులు అనుభవించారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గానూ పనిచేశారు. ఆయన కూడా పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడారు. క్యాబినెట్ ర్యాంకు పదవిలో ఉన్న చిన్నారెడ్డిని కూడా ఆ పదవి నుంచి తొలగించాలని క్రమశిక్షణ కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. కమిటీ నివేదిక నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలపై కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందుపరిచి టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం వీరిపై మీడియాలో వచ్చిన కథనాలను చూసి ఓ అంచనాకు వచ్చామని మల్లు రవి పేర్కొన్నారు. అలాగే గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలో క్రమశిక్షణ ప్రధానమైనదని పేర్కొన్నారు. క్రమశిక్షణపైనే పార్టీ గౌరవం ఆధారపడి ఉంటుందన్నారు. ఆ గౌరవం ఉంటేనే మళ్ళీ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. అధిష్ఠానం దీనిపై సమీక్షించి ఏ నిర్ణయం తీసుకున్నా, ఆ వివరాలను మీడియా ద్వారా వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

## సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు. కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి – భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాల న్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతు లుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటు న్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల

## 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ

ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూములున్నా హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, హౌసింగ్ బోర్డు భూములతో పాటు పిల్లలు ఆడుకునే వెయ్యి గజాల పార్కును కూడా రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టారని, ఇలా అమ్ముకుంటూ పోతే రేపు బడికి, గుడికి, చివరకు స్మశాన వాటికకు కూడా భూమి మిగలదని ధ్వజమెత్తారు. కమిషన్ల కక్కుర్తి కోసమే సామాన్య ప్రజల ఆస్తులను ప్రభుత్వం నిషేధిత జాబితాలోకి నెట్టిందని బీఆర్ఎస్ డిప్యూటీ ఎలోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ఎం.జే. గార్డెన్స్‌లో 22ఎ భూముల సమస్యలతో సతమతమవుతున్న బాధిత కుటుంబాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న తదితరులతో కలిసి బాధితుల ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్న హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ పక్షాన వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పదునైన విమర్శలు గుప్పించారు. 22ం కుట్ర వెనుక భారీ కమిషన్ల బాగోతం దాగి ఉందన్న ఆయన, ఈ అక్రమాల్లో ఏ-1గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏ-2గా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. 50-50 కమిషన్ల కోసమే లక్షలాది మంది ప్రజలను నిద్రలేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. 98 శాతం భూములను 22ం జాబితా నుంచి తొలగించామని మంత్రి పొంగులేటి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని, అదే నిజమైతే వందలాది మంది బాధితులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి ఇక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. అమీన్‌పూర్ నుంచి వచ్చిన బాధితుడిని ఎంఆర్వో, ఆర్డీవో, కలెక్టర్ అని తిప్పించుకుని, చివరకు బయట బ్రోకర్లను కలిస్తేనే పని అవుతుందని బెదిరిస్తున్నా రన్నారు. ఈ సమస్య కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి ఎకరాల వ్యవసాయ భూములను 22లో పెట్టారని, దీనివల్ల రైతులకు రైతుబంధు, ఎరువులు, విద్యుత్ కనెక్షన్లు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య రహదారి అభివృద్ధి

పేర్కొన్నారు. అప్‌గ్రేడ్ చేసిన జాతీయ రహదారితో తెలుగు రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ పెరగడంతో పాటు, ఇరురాష్ట్రాల ప్రయాణికులకు, పర్యాటకులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో భక్తులు సులభంగా ఘాట్ల వద్దకు చేరుకోవడానికి, పోలవరం ప్రాజెక్ట్ సందర్శించేందుకు వీలవుతుందన్నారు.

## శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత

ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఒక ముఖ్యమైన వారధిగా పని చేయాలన్నారు. తద్వారా పథకాల అమలులో ప్రభుత్వం మెరుగైన ఫలితాలు సాదించేందుకు మరియు ప్రజలకు పథకాలు మరింతగా చేరువయ్యేందుకు ఉపయోగపడుతుంది. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 10.45 శాతం మంది ఉన్న షెడ్యూల్డ్ తెగల జీవన పరిస్థితులను అధ్యయనం చేయడం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును సమీక్షించడం, లోటుపాట్లను గుర్తించడం, వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సూచనలను ప్రభుత్వానికి అందించడం ఈ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ ప్రధాన కర్తవ్యం అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం మరియు సమ్మిళిత అభివృద్ధి అనే ఆదర్శాల పట్ల మనందరి సమిష్టి నిబద్ధతకు వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటి ప్రతీక. కమిటీలు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, అర్థవంతమైన సిఫార్సుల ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడాలి. మహిళల భద్రత మరియు ఆర్థిక సాధికారతకు సంబంధించిన పథకాలు, శిశు సంక్షేమ సంస్థలు మరియు అంగన్వాడీల పనితీరు, దివ్యాంగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అలాగే వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న జీవన పరిస్థితులు మరియు ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనమండలి సంయుక్త కమిటీలు అత్యంత ప్రభావిత మైనవి. బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి ఈ సంయుక్త కమిటీ సూచనలు, సలహాలు ఉపయోగపడుతాయి. క్షేత్ర స్థాయిలోని సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించవచ్చు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల సాధికారత కోసం ఈ కమిటీ ఇచ్చే సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి.

## భవిష్యత్ తరానికి బాధ్యతలు అప్పగించాల్సి ఉంది

### గడ్కరీ వ్యాఖ్యలతో రాజకీయ కలకలం

### కేంద్రంలో కొత్త తరానికి అవకాశం ?



న్యూఢిల్లీ,ఆగస్టు 25 : కేంద్ర మంత్రిమండలిలో మార్పులు చేర్పులపై గత కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న వేళ కేంద్రమంత్రని నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు రాజకీయ కాకను రేపుతున్నాయి. యువతరానికి బాధ్యతలు అప్పగిం చాల్సన సమయం వచ్చిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరానికి బాధ్యతలు అప్పగిం చాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ మేరకు మహా రాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మా ట్లాడారు. గడ్కరీ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. నేను చేయాలనుకున్నంత కాలం పని చేశాను. ప్రస్తుతం నేను మునుపటిలా పనిచేయలేకపో తు న్నా. ప్రజాపనుల్లో ప్రమేయం తగ్గిపోయింది. ఆ పనిని కొత్త తరాలకు అప్పగించాలి. కొత్తవారికి సీనియర్లు మార్గనిర్దేశం చేస్తున్నారు. నేను గత 30 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నా ను. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. అవార్డులూ అందుకున్నాను అని గడ్కరీ గుర్తుచేసు కున్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. భవిష్యత్‌లో అభివృద్ధి పనుల సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. మహారాష్ట్రలో ప్రతి ఆదివాసీ గ్రామానికి విద్యుత్ సదుపా యాన్ని కల్పించడమే తన లక్ష్యమన్నారు. త్వరలోనే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు కేంద్రమంత్రి రామ్‌దాస్ ఆఠవాలే వెల్లడించిన సంగతి తెలిసిందే. భాజ పా, మిత్రపక్షమైన ఎన్‌సీపీకి చెందిన కొత్త వారిని మంత్రి వర్గంలోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. సంస్థా గతంగానూ భాజపాలో భారీ మార్పులు జరిగిన సంగతి తెలిసిందే. మరోవైపు.. 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న నితిన్ గడ్కరీ ఆ విష యంలో విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ20 పెట్రోల్‌తో తన కుటుంబం లబ్ధి పొందుతోందంటూ పలువురు నెటిజన్లు ఆన్‌లైన్‌లో డీప్‌ఫేక్ వీడియోలు, పోస్టులు పెడుతున్నారని బాంబే హైకోర్టును కూడా ఆశ్రయించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇలాం టి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వార్తల వేళ గడ్కరీ మాటలు రాజకీ యంగా ప్రాధాన్యం సంతరించు కున్నా యి. మహా రాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమం లో గడ్కరీ మాట్లా డుతూ.. దాదాపు మూడు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని గుర్తు చేసుకున్నారు. గతంలో పార్టీ, ప్రభుత్వం కోసం విస్తృతంగా పని చేశానని.. ఇప్పుడు తన చురుకైన పాత్రను క్రమంగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు బాధ్యతలు అప్పగించి, వారు పని చేసే అవకాశాన్ని కల్పించాలన్న అభిప్రాయాన్నీ ఆయన వ్యక్తం చేశారు. ఇకపై తీవ్రమైన పాలనాపరమైన ఒత్తిళ్ల కంటే సామాజిక సంక్షేమం, గిరిజన ప్రాంతాలు, రైతుల శ్రేయస్సుపైనే దృష్టి సారిస్తానంటూ నితిన్ గడ్కరీ సంకేతాలు ఇచ్చారు.

## శరవేగంగా క్వాంటమ్ వ్యాలీ పనులు

- ప్రత్యేక పరిస్థితులు కల్పించేలా నిర్మాణాలు
- అమరావతి నిర్మాణాలను పరిశీలించిన మంత్రి నారాయణ





అమరావతి,ఆగస్ట్25 : క్వాంటం వ్యాలీ భవనాన్ని డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. మెకానికల్, ఎలక్ట్రికల్ , ప్లంబింగ్ వంటి పనులు రాబోయే ఒకటి నుంచి రెండు నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నామన్నారు. ఐబిఎం ఎంఇపి పనులు చేపట్టేందుకు భవనాన్ని సెప్టెంబర్ 15న అప్పగిస్తామని తెలిపారు. ఏపీ రాజధాని అమరావతిలో మంత్రి పొంగూరు నారాయణ పర్యటించారు. క్వాంటం వ్యాలీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి.. పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం టెక్నాలజీకి నాలెడ్జ్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో 'క్వాంటం వ్యాలీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌ను ఐటీ, ఐటీఈఎస్ రంగాల్లో అభివృద్ధి చేసిన విధంగానే క్వాంటం కంప్యూటింగ్ రంగాన్ని ప్రోత్సహించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. ఐబిఎం, టిసిఎస్ తదితర సంస్థల భాగస్వామ్యంతో క్వాంటం ల్యాబ్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. 45,216 చదరపు అడుగుల్లో క్వాంటం వ్యాలీ భవనాన్ని నిర్మాణం చేస్తున్నామన్నారు. భవనం ప్రధాన నిర్మాణ పనుల్లో ఎక్కువ భాగం పూర్తయిందని.. క్వాంటం ల్యాబ్‌లో 'రూమ్ వితిన్ రూమ్' ప్రత్యేక డిజైన్‌ను ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. బయటి శబ్దాలు, ట్రాఫిక్ శబ్దాలు ల్యాబ్‌ను ప్రభావితం చేయకుండా ప్రత్యేక శబ్ద నియంత్రణ సాంకేతికతను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. క్వాంటం చిప్‌లను సుమారు మైనస్ 273 డిగ్రీల సెల్సియస్ వద్ద చల్లబరచడానికి హీలియం కంప్రెసర్లు, క్రయోజెనిక్ డైల్యూషన్ రిఫ్రిజిరేటర్లను ఉపయోగించనున్నట్లు తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం డ్యూయల్ యాక్టివ్ ఫీడర్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యుత్ గ్రిడ్ నుంచి వచ్చే హార్మోనిక్స్, శబ్దాలను ఫిల్టర్ చేయడానికి ఐ13 రేటెడ్ ఐసోలేషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తున్నామన్నారు. క్వాంటం ల్యాబ్ పక్కన మొత్తం 50 ఎకరాల్లో రెండు భారీ టవర్లను నిర్మించనున్నట్లు చెప్పారు. రెండు టవర్లను ఒక్కొక్కటి 48 అంతస్తుల మేర సుమారు 202 మీటర్ల ఎత్తులో నిర్మించనున్నట్లు తెలిపారు. మొత్తం విస్తీర్ణం సుమారు 37 లక్షల చదరపు అడుగుల్లో రెండు టవర్లను నిర్మిస్తామన్నారు. ఈ టవర్లలో స్టార్టప్‌లు, డెవలప్‌మెంట్ సంస్థలు, వివిధ టెక్నాలజీ కంపెనీలకు స్థలాన్ని కేటాయించనున్నట్లు చెప్పారు. ల్హ÷దరాబాద్ సైబర్ టవర్స్ తరహాలో మరింత మెరుగైన క్వాంటం టెక్నాలజీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా టవర్ల డిజైన్లను పరిశీలించి తుది రూపం ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేశ్ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టును వ్యక్తిగతంగా కూడా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తా మన్నారు. స్టార్టప్‌లు, పరిశ్రమలను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచస్థాయి క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. క్వాంటం టెక్నాలజీ ఇంకా కొత్తదే కావడంతో ఎర్లీ బర్డ్ అడ్వాంటేజ్‌ను ఆంధ్రప్రదేశ్ తీసుకునే ప్రయత్నం చేస్తోందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## శ్రీశైలం వడ్డెర సత్రంలో దారుణం

- ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య
- నెలరోజులుగా సత్రంలోనే ఉండడంపై అనుమానాలు
- దర్యాప్తు చేపట్టిన స్థానిక పోలీసులు

నంద్యాల,ఆగస్టు 25 : శ్రీశైలంలో విషాద ఘటన చోటు చేసుకుంది. శ్రీశైలం వడ్డెర అన్నదాన సత్రంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. గత 3 రోజులుగా రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో పాటు దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన సత్రం నిర్వాహకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని తలుపులు తెరచి చూడగా బాత్రూమ్‌లో ముగ్గురు మహిళలు, ఫ్యాన్‌కు ఇద్దరు పురుషులు ఉరివేసుకొని కనిపించారు. మృతులు సుధాకర్(36), గోగుల ఆదిలక్ష్మి(50), మల్లేశ్వరి(45), శ్రీదేవి(33), మణికంఠ(15)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీశైలం వడ్డెర సత్రంలో సంఘటనా స్థలాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ పరిశీలించారు. సుధాకర్ కుటుంబ సభ్యులు.. గత నెల 28వ తేదీన శ్రీశైలం వడ్డెర సత్రం రూమ్ నెంబర్ 11లో రూ. 800 చెల్లించి అద్దెకు తీసుకున్నారు. రెండు రోజుల తర్వాత ఖాళీ చేయాలని సత్రం నిర్వాహకులు చెప్పినప్పటికీ.. అనారోగ్యంతో వచ్చామని, మరికొద్ది రోజులు ఉండి పూజలు చేయించుకుంటామని సుధాకర్ చెప్పినట్లు సమాచారం. రోజుకు 800 రూపాయలు చెల్లిస్తూ వ్డడెర సత్రంలోనే సుధాకర్ కుటుంబ సభ్యులు ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులు సత్యసాయి జిల్లా బత్తలపల్లి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ఐదుగురి మృతదేహాలను కిందకు దించిన శ్రీశైలం పోలీసులు.. శవ పరీక్షల కోసం సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వడ్డెర సత్రం యాజమాన్యం.. యాత్రికులకు నెల రోజులపాటు రూమును ఎందుకు అద్దెకు ఇచ్చారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతిచెందిన వ్యక్తులు శ్రీశైలంలో నెల రోజులపాటు ఎందుకు ఉన్నారనే కోణంలోనూ విచారణ చేపట్టారు.

## పెళ్లి చేసి తనను బలి పశువు చేశారు

- జోగి కుమారుడికి అనేక సమస్యలు ఉన్నాయి
- పెళ్లికి ముందు వాటిని దాచి పెట్టారు
- వారు క్రైస్తవం అన్న విషయాన్ని కూడా వెల్లడించలేదు
- సమావేశంలో మమేఘున వెల్లడి

విజయవాడ,ఆగస్ట్25 : మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్ కుటుంబ వివాదం మరో మలుపు తిరిగింది. జోగి రమేష్ సోమవారం తన కుటుంబంపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ మీడియా ముందుకు వచ్చిన మరుసటి రోజే ఆయన కోడలు మేఘన విలేకరుల సమావేశం నిర్వహించి తీవ్ర ఆరోపణలు చేశారు. తనకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజేసేందుకే మీడియా ముందుకు వచ్చానని ఆమె తెలిపారు. 2025 మేలో జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌తో తన వివాహం జరిగిందని మేఘన తెలిపారు. తండ్రి తన సంతోషం కోసం ఎంతో కష్టపడి పెళ్లి చేశారని, జోగి రమేష్‌పై నమ్మకంతో తమ కుటు ంబం తనను వారి ఇంటి కోడలిగా పంపిందని చెప్పారు. అయితే పెళ్లయిన కొద్దిరోజులకే తనను ఇబ్బందులకు గురిచేయడం ప్రారంభించారని ఆరోపించారు. రాజీవ్‌కు ఉన్న సమస్యలు కుటుంబ సభ్యులకు ముందే తెలుసని, అయినప్పటికీ తనతో వివాహం చేయడం అన్యాయమని అన్నారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగానే విడిపో యామని జోగి రమేష్ చెబుతున్నారని, అసలు తమ మధ్య ఎలాంటి గొడవ జరిగిందో ఆయన చెప్పాలని మేఘన డిమాండ్ చేశారు. వాస్తవాలను పక్కదారి పట్టించేందుకే జోగి రమేష్ మీడియా ముందుకు వచ్చారని ఆరోపించారు. వివాహం అనంతరం ఎదురైన ఇబ్బందులను తన మామ, అత్తకు వివరిం చానని మేఘన తెలిపారు. సమస్యలను పరిష్కరిం చకుండా అదనపు కట్నం తీసుకురావాలని తనను వేధించారని జోగి రమేష్ కోడలు మేఘన ఆరోపించారు. రాజకీయ పలుకుబడి ఉందని, తాము చెప్పినట్లే వినాలని బెదిరించారని చెప్పారు. అదనపు కట్నం తీసుకొస్తేనే భర్త తనను సంతోషంగా చూస్తాడని అత్త చెప్పేవారని ఆరోపిం చారు. తన పెళ్లికి ముందు హిందువులమని చెప్పి వివాహం చేశారని, అయితే అత్తింటి కుటుంబం క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్న విషయం తనకు ముందుగా చెప్పలేదని మేఘన ఆరోపించారు. చిన్ననాటి నుంచి హిందూ సంప్రదాయాల ప్రకారం పూజలు చేసుకోవడం తనకు అలవాటని, అత్తింట్లో పూజ చేసుకునే సమయంలో తనను అడ్డుకున్నారని చెప్పారు. దేవుళ్ల ఫొటోలు పెట్టుకుని పూజ చేస్తుండగా అడ్డుకుని, హారతి, అగరుబత్తీలు లాక్కుని పడేశారని, తనపై దాడి చేశారని ఆరోపించారు. మత విశ్వాసాలు వ్యక్తిగతమైనవేనని, అయితే వాటి గురించి ముందే వాస్తవాలు చెప్పకుండా వివాహం చేయడం మోసం కాదా అని ప్రశ్నించారు. తనపై జోగి రమేష్ కుటుంబం తప్పుడు ప్రచారం చేస్తోందని మేఘన ఆరోపించారు. తాను ఎవరినైనా కలిస్తే రాజకీయంగా ఎవరో నడిపిస్తున్నారని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తన వద్ద ఇంకా చాలా ఆధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు వాటిని బయటపెడతానని చెప్పారు. మేఘన తండ్రి అనంతకృష్ణ గౌడ్ కూడా జోగి రమేష్ కుటుంబంపై తీవ్ర ఆరోపణలు చేశారు. తమది రాజకీయ కుటుంబం కాదని, వ్యాపార కుటుంబమని చెప్పారు. తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, తన కుమార్తె జీవితాన్ని నాశనం చేశారని ఆరోపించారు. రాజీవ్‌కు ఉన్న సమస్యలు ముందే తెలిసి ఉంటే ఎందుకు వివాహం చేశారో జోగి రమేష్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించేందుకు తాము పలుమార్లు ప్రయత్నించినా సానుకూల స్పందన రాలేద న్నారు. పెళ్లయిన కొద్దికాలానికే విడాకుల పిటిషన్ దాఖలు చేయడం వారి వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. తన కుమార్తెకు న్యాయం చేసి ప్రశాంతమైన జీవితం కల్పించాలని అనంతకృష్ణ గౌడ్ కోరారు. న్యాయం జరగకపోతే జోగి రమేష్ ఇంటి ముందు కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా చేస్తామని, అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌ను కలిసి న్యాయం చేయాలని కోరతామని తెలిపారు.

## క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్

### సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ

### రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఆగస్టు 25 : హైదరాబాద్ మహా నగరంలోని క్యూర్ పరిధిలో సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసిందని పేదవాడికి కూడా నగరంలో సొంత ఇల్లు ఉండాలని, ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారుల తో నిర్వహించిన సమీక్ష సమా వేశంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పురోగతి, లబ్దిదారుల ఎంపిక, లక్కీ డ్రా నిర్వహణ, కొత్త నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టెండర్లు పక్రియను పూర్తిచేశామని వెల్లడించారు. క్యూఆర్ పరిధిలోని తొలి విడతలో ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో 807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని ఇందుకోసం జూన్ 20 నుంచి ఆగస్టు 15 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 60,720 దరఖాస్తులు అందాయని, వచ్చిన .దరఖాస్తులపై 360 డిగ్రీల క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర విచారణ అనంతరం 40,900 మందిని అర్హులుగా, 19,820 మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. అనర్హతకు గల కారణాలను దరఖాస్తుల వారీగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి గారు తెలిపారు ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక ఫంక్షన్ హాళ్లలో ప్రజలు, అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోనే పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిస్తామని ప్రతి కేంద్రానికి ఒక ప్రత్యేక పర్యవేక్షణాధికారిని కూడా నియమించామని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా లబ్దిదారుల తుది జాబితా ప్రకటించిన తర్వాత ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ. 10,000 ఈఎండీ మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లోకి తిరిగి జమ చేస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు. 27వ తేదీన రాయదుర్గం, కెపిహెచ్‌బి కాలనీ, మైలార్‌దేవ రపల్లి, రెడ్ హిల్స్, 28న కౌకూర్,పాటిగెడ్డ,జల్‌పల్లి, కుల్సుంపుర , 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కోలనీ, బోయన్‌పల్లి, బండ్లగూడ ( ఎల్ఐజి కాలనీ), నందిముసలిగుడ, 30వ తేదీన గాజుల రామారం, అంబర్ పేటలోని సిటీపోలీస్ లైన్స్, గడ్డిన్నారం, ఆర్/బి క్వార్టర్స్, పోచారం ( ఎల్ఐజి కాలనీ)లో లక్కీడ్రా నిర్వహిస్తారని మంత్రి గారు తెలిపారు. క్యూర్ పరిధిలో కొత్తగా మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేశామని తెలిపా రు. ఒక్కో నియోజకవర్గంలో 480 ఇళ్ల చొప్పున మొత్తం 1,920 ఇళ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు.

## పదిరోజులుగా భారీగా పెరిగిన బంగారం

- తాజాగా తులనికి రూ 220 మాత్రమే తగ్గుదల
- అంతర్జాతీయ ఒడిదుడుకుల పేరుతో కొనసాగుతున్న ధరలు

ముంబై,ఆగస్ట్25 : పసిడి ప్రియులకు మంగళవారం స్వల్ప ఊరట లభించింది. గత కొన్ని రోజులుగా వరుసగా పెరుగుతున్న బంగారం ధరలకు నేడు బ్రేక్ పడింది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.220 తగ్గి రూ.1,63,750కు చేరగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.200 తగ్గి రూ.1,50,100 వద్ద ఉంది. అయితే ఈ తగ్గుదల చూసి బంగారం ధరలు దిగివస్తున్నాయని భావించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆగస్టు 16 నుంచి 25 వరకు కేవలం పది రోజుల్లోనే 24కె బంగారం 10 గ్రాములకు రూ.8,620, 22కె బంగారం రూ.7,900 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఇదే తరహా పరిణామం కనిపించింది. మూడు నెలలకు పైగా గరిష్ఠ స్థాయిని తాకిన తర్వాత స్పాట్ గోల్డ్ మంగళవారం కొద్దిగా వెనక్కి వచ్చింది. ఆగస్టు 25న దేశీయ రిటైల్ రేట్ల ప్రకారం 24ఐ బంగారం గ్రాము ధర రూ.16,375. అంటే 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,63,750. 22ఐ బంగారం గ్రాము రూ.15,010, 10 గ్రాములకు రూ.1,50,100గా ఉంది. గత పదిరోజుల గణాంకాలను చూస్తే ఆగస్టు 20న ఒక్కరోజే 24 కె బంగారం గ్రాముకు రూ.430, 22కె బంగారం గ్రాముకు రూ.395 చొప్పున పెరిగింది. ఆగస్టు 21, 22, 24 తేదీల్లోనూ పెరుగుదల కొనసాగింది. అందుకే ఆగస్టు 25న కనిపించిన రూ.22, రూ.20 తగ్గుదల పెద్ద ట్రెండ్‌ను మార్చినట్లు చెప్పలేం. ఇతర మార్కెట్ డేటా కూడా బంగారం బలమైన అప్‌ట్రెండ్‌లో ఉన్న విషయాన్ని సూచిస్తోంది. ఆగస్టు 3న 24కె బంగారం 10 గ్రాములకు రూ.1,41,155 వద్ద కనిష్ఠంగా ఉండగా, ఆగస్టు 25 నాటికి రూ.1,63,437 స్థాయికి చేరింది. అంటే ఆగస్టులో ఇప్పటివరకు దాదాపు 15.8 శాతం పెరుగుదల నమోదైంది. 22ఐలోనూ దాదాపు ఇదే స్థాయి పెరుగుదల కనిపించింది. అయితే వేర్వేరు వెబ్‌సైట్లు, బులియన్ మార్కెట్‌లు, నగల దుకాణాలు అప్‌డేట్ చేసే సమయం, పన్నులు, స్థానిక ప్రీమియం వంటి కారణాలతో ఒకే రోజున చూపించే ధరల్లో స్వల్ప తేడాలు ఉండొచ్చు. దేశీయ రిటైల్ రేట్ల ప్రకారం హైదరాబాద్, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, పుణె వంటి నగరాల్లో 24కె బంగారం గ్రాము ధర సుమారు రూ.16,375గా ఉంది. చెన్నైలో రూ.16,398, ఢిల్లీలో రూ.16,390, వడోదర,అహ్మదాబాద్‌లో



రూ.16,380గా ఉంది. 22ఐలోనూ నగరాల మధ్య స్వల్ప తేడాలే కనిపిస్తున్నాయి. దేశీయ మార్కెట్లో బంగారం ధరల మార్పులకు అంతర్జాతీయ ధరల పెరుగుదలతో పాటు డాలర్ కదలికలు, అమెరికా బాండ్ ఈల్డ్స్, సురక్షిత పెట్టుబడుల వైపు డిమాండ్ వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఆగస్టు 24న అమెరికా దీర్ఘకాలిక రుణాల బైబ్యాక్ ప్రణాళిక, బాండ్ ఈల్డ్స్?డాలర్‌లో తగ్గుదల వంటి పరిణామాలు బంగారం ధరకు మద్దతుగా నిలిచాయి. అంతర్జాతీయంగా బంగారం మంగళవారం మూడు నెలల గరిష్ఠాన్ని తాకిన తర్వాత స్వల్పంగా వెనక్కి వచ్చింది. స్పాట్ గోల్డ్ ఔన్సుకు శ్రీ4,640.39 వద్ద ఉంది. అమెరికా ద్రవ్యోల్బణ డేటా, ఫెడ్ చైర్ కెవిన్ వార్ష్ జాక్సన్ హోల్ ప్రసంగం తదుపరి దిశను నిర్ణయించడంలో కీలకంగా మారనున్నాయి. అందుకే రాబోయే రోజుల్లో ధరల్లో వేగవంతమైన హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉంది.ఇప్పుడు చాలామంది మొబైల్ యాప్స్ ద్వారా డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేస్తున్నారు. డిజిటల్ గోల్డ్ ధర సాధారణంగా అంతర్జాతీయ స్పాట్ ధర, దేశీయ బులియన్ ధర, రూపాయి మారకం విలువ, ప్లాట్‌ఫామ్ ప్రైసింగ్ వంటి అంశాల ఆధారంగా మారుతుంది. అందువల్ల ఒక యాప్‌లో కనిపించే కొనుగోలు ధర, విక్రయ ధర నగల షాపు రేటుతో అచ్చం ఒకేలా ఉండకపోవచ్చు. అంతేకాకుండా డిజిటల్ గోల్డ్‌లో మేకింగ్ ఛార్జీలు ఉండకపోయినా, కొనుగోలు,విక్రయ ధరల మధ్య వ్యత్యాసం ఉంటుంది. ఇన్వెస్ట్‌మెంట్ ఉత్పత్తిగా చూడటం మంచిది. గతపది రోజుల గణాంకాలు స్పష్టమైన పెరుగుదల చూపుతున్నాయి. . నిపుణుల అంచనా ప్రకారం అంతర్జాతీయ బంగారం 4,500 స్థాయిని దాటి 4,600 వైపు కదిలే అవకాశం ఉందని అంచనా ఉంది.

## శ్రీశైలం బోర్డు పలు కీలక నిర్ణయాలు

- శని,ఆదివారాల్లో సర్వదర్శనం నిలిపివేత

శ్రీశైలం,ఆగస్ట్25 : మంగళవారం జరిగిన శ్రీశైలం దేవస్థానంలో 10వ ట్రస్ట్ బోర్డు సమావేశంలో పూలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ బోర్డు 18 అంశాలను చర్చలో పెట్టింది. 15 అంశాలకు ఆమోదం తెలపగా.. 3 అంశాలు వాయిదా పడ్డాయి. సమావేశం అనంతరం ట్రస్ట్ బోర్డు సభ్యులు మాట్లాడుతూ.. 'భక్తుల సౌకర్యార్థం శని, ఆది, సోమవారాలలో స్పర్శదర్శనాన్ని నిలుపుదల చేశాం. భక్తుల సౌకర్యార్థం 12 వేల మంది వేచి ఉండేలా 3 అంతస్తుల క్యూ కాంప్లెక్స్ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తాం. శ్రీశైల దక్షిణ ద్వారమైన జ్యోతిస్సిద్ధవట ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం అని అన్నారు. ఈ నెల 29 నుంచి 31 వరకు సిద్ధవటంలో నూతన ధ్వజప్రతిష్ఠా కార్యక్రమం చేస్తాం. 2026 -27 ఏడాదికి సంబంధించి దేవస్థాన జమా ఖర్చులు పరిశీలన జరుగుతుంది. 19 లక్షల రూపాయలతో శివసేవకుల వసతిలో పరుపులు, దిండ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. 9.20 లక్షల రూపాయలతో గణెళిశసదన్, రింగ్‌రోడ్డు సెంట్రల్ పార్కింగ్‌లో సిమెంట్ కాంక్రీట్ ఎ÷-లోరింగు వేయాలని నిర్ణయించాం. 32 లక్షల రూపాయలతో పబ్లిక్ టాయిలెట్స్, డ్రైనేజీ మరమ్మతులు, ఎ÷-లోరింగ్ పనులు చేయాలని తీర్మానించాం. భక్తులు సమర్పించే వస్త్రాల స్వీకరణకు ఆలయంలో వస్త్రాల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం' అని తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో పట్టుదలగా పనిచేయాలి

- నియోజకవర్గాన్ని వదిలి బయటకు వెళ్లరాదు
- ఎన్నికల్లో గెలుపు వైపిసికే అత్యంత ముఖ్యం
- అధికార దుర్వినియోగం జరగకుండా అడ్డుకోవాలి
- పార్టీ ముఖ్యనేతలతో ఎన్నికలపై జగన్ దిశానిర్దేశం



అమరావతి,ఆగస్ట్25 : స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే ప్రజలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పష్టమైన తీర్పు ఇస్తారని అన్నారు. గతంలో స్థానిక ఎన్నికల సందర్భంగా అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు, ప్రలోభాలు చూశామని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని జగన్ సూచించారు. ఇవి కేవలం గెలుపోటములకు సంబంధించిన ఎన్నికలు కాదని, పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన ఎన్నికలని అన్నారు. అధికార పార్టీ నుంచి ఎలాంటి ఒత్తిళ్లు, దౌర్జన్యాలు ఎదురైనా నాయకుడు తమ వెంట ఉన్నాడనే భరోసా కార్యకర్తలకు కల్పించాలని సూచించారు. పార్టీ ముఖ్య నేతలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు జగన్.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు హాజరయ్యారు..ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటన తమకు అనుకూలంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ చైర్మన్, ఎంపీపీ, జడ్పీ చైర్మన్, మేయర్ వంటి కీలక పదవులకు బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలని పార్టీ నేతలకు సూచించారు. అవసరమైన చోట కార్యకర్తలకు అండగా నిలిచేందుకు కుటుంబ సభ్యులను కూడా పోటీలోకి దింపడానికి వెనుకాడవద్దని అన్నారు. ఏకగ్రీవాలకు అంగీకరిస్తే కఠిన నిర్ణయాలు ఉంటాయని జగన్ హెచ్చరించారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలు జరిగేందుకు అవకాశం ఇవ్వొద్దని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే, తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి కో-ఆర్డినేటర్లు పార్టీ అభ్యర్థులుగా ఉండరని తెలిపారు. ఎన్నికల అనంతరం అభ్యర్థులను ఎక్కడెక్కడ నిలబెట్టారు, వారికి ఎమ్మెల్యే అభ్యర్థులు ఎంత బలంగా మద్దతిచ్చారనే అంశాలపై నివేదికలు తీసుకుంటానని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటంతో అభ్యర్థి వ్యక్తిగత బలం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికలో భావోద్వేగాలు, వ్యక్తిగత ఈగోలకు తావివ్వకుండా అందరినీ కలుపుకొని వెళ్లాలని సూచించారు. ఒక్కో ఓటు కూడా కీలకమని, తొమ్మిది ఓట్లతో గెలిచిన సందర్భాలు, తొమ్మిది ఓట్లతో ఓడిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. 'గెలుపే ముఖ్యం.. గెలుపు కోసం ఈగోలను పక్కన పెట్టాలి' అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసి, సమర్థుడైన కార్యకర్త చుట్టూ ఏకాభిప్రాయం తీసుకురావాలని జగన్ సూచించారు. రాబోయే 60 నుంచి 70 రోజులు నాయకులు తమ నియోజకవర్గాలను దాటి వెళ్లకుండా స్థానిక ఎన్నికలపైనే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని అన్నారు. ఇంటింటి ప్రచారం ద్వారా వైఎస్సార్‌సీపీ పాలన, కూటమి పాలన మధ్య ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పోలీసు అధికారులు తమ పదవులను దుర్వినియోగం చేయకుండా న్యాయంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జగన్ కోరారు. కార్యకర్తలను వేధించే లేదా అన్యాయం చేసే అధికారుల వివరాలను నమోదు చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారులపై భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా తటస్థంగా వ్యవహరించాలని కోరారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..

## ఉచిత పథకాలకు తాను వ్యతిరేకం



- వాటితో ఆర్థికంగా తీరని నష్టం
- విద్యావైద్యంలనే ఉచితంగా ఇవ్వాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

నెల్లూరు,ఆగస్ట్25 : మరోసారి ఉచిత పథకాలపై తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పేశారు వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.. నెల్లూరు జిల్లా వింజమూరులోని వైఆర్ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత పథకాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఉదయగిరి ప్రాంత ప్రజలు తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వెంకయ్య నాయుడు గుర్తుచేసుకున్నారు. ఈ ప్రాంత ప్రజలే తనను ఉదయగిరి నుంచి ఉపరాష్ట్రపతి స్థాయి వరకు తీసుకెళ్లారని అన్నారు. తన ఎదుగుదలలో ఈ ప్రాంత ప్రజల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇక, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత పథకాలకు తాను వ్యతిరేకమని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాల వల్ల ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై భారం పెరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అయినా, గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలైనా ఉచిత పథకాలను నిలిపివేయాలని అభిప్రాయపడ్డారు. కానీ, ప్రజలకు ఉచితంగా అందించాల్సింది విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి ప్రాథమిక సదుపాయాలని వెంకయ్య నాయుడు అన్నారు. పేదలకు మాత్రమే అవసరమైన సంక్షేమ పథకాలు అందేలా విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందితే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని వెంకయ్య నాయుడు అన్నారు. దేశ ఆర్థిక, మౌలిక రంగాల్లో పురోగతి సాధిస్తూ అంతర్జాతీయ స్థాయిలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోందని భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## సిఎం రేవంత్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు



హైదరాబాద్,ఆగస్ట్25 : మిలాద్ ఉన్ నబీ' పండుగ సందర్భం గా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకునే ఈ పవిత్ర దినం ముస్లింలకు ఎంతో విశిష్టమైనదని పేర్కొన్నారు. ప్రవక్త మహ్మ ద్ బోధించిన శాంతి, ప్రేమ, సోదరభావం, కరుణ, మానవత్వం,ధర్మబద్ధమైనజీవన విధానం సమాజానికి ఎల్లప్పుడూ ఆద ర్శప్రాయమని ముఖ్యమంత్రి అన్నారు.ఆయన సందేశాలు ప్రప ంచశాంతి,సామరస్యానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా పాలన లో తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని సీఎం స్పష్టం చేశారు. ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.మిలాద్‌ఉన్‌నబీప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభ్రాతృత్వాన్ని నింపాలని ఆకాంక్షించారు.

## సిఎంతో గోపీచంద్ తనయ భేటీ



హైదరాబాద్,ఆగస్ట్25 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్ నివాసంలో కలిసిన ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పులలెల గోపీచంద్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు గాయత్రి గోపీచంద్, త్రిసాజాలీ.ఇటీవల బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్ షిప్స్ మహి ళల డబుల్స్‌లో కాంస్య పతకం సాధించిన గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ. ఇద్దరు ప్లేయర్లను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, మాజీ బ్యాడ్మింటన్ ప్లేయర్ పి.వి.వి. లక్ష్మి తదితరులు.

## కార్యకర్తలే పార్టీకి అసలైన బలం



- కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవిస్తాం: నారా లోకేష్
- టీడీపీ కార్యకర్తలకు అండగా పార్టీ.. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

అనంతపురం, ఆగస్టు 25: స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని, పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించడం తెలుగుదేశం పార్టీ బాధ్యత అని పార్టీ జాతీయ ప్రధా న కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ అన్నారు. అనంతపురంలో నిర్వహించిన కార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్య కర్తలే అసలైన బలమని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తిం పు, గౌరవం కల్పించడమే తమ లక్ష్యమ న్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఎదుర్కొం టున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కా రానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.కార్యకర్తల సంక్షే మానికి ప్రత్యేక ప్రాధాన్యం టీడీపీ ప్రభుత్వం కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని లోకేష్ తెలిపారు. గతంలో పార్టీ కోసం ఎన్నో ఇబ్బం దులు ఎదుర్కొన్న కార్యకర్తలను గుర్తించి వారికి అండగా నిలుస్తున్నామని చెప్పారు. కార్య కర్తలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి ప్రభు త్వం అమలు చేస్తున్న పథకాలు ఉపయోగ పడు తున్నాయని పేర్కొన్నారు.పార్టీ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసిన కార్యకర్తలను ఎప్పటికీ మరచిపోమని అన్నారు. వారి కుటుం బాలకు కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన కార్యకర్తలే పార్టీకి నిజమైన బలమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని పార్టీ నాయకత్వం నిర్ణయించిందని లోకేష్ తెలిపారు. కార్యకర్తలు ఎలాంటి సమస్య ఎదురైనా పార్టీ నాయకులను సంప్రదించాలని సూచించారు. కార్యకర్తల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో పనిచేస్తాయని చెప్పారు.పార్టీ కోసం పనిచేసే వారికి ఎప్పుడూ ప్రాధాన్యం ఉంటుందని, కష్టపడిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. కార్య కర్తల అభిప్రాయాలు, సూచనలను స్వీకరించి పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

### అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని లోకేష్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువతకు ప్రయోజనం కలిగేలా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయా లని లోకేష్ పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచిం చారు.ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కా రానికికృషి చేయాలని చెప్పారు.పార్టీ కార్యక్రమాలనుప్రతి ఇంటికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచిం చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికికృషి చేయాలనికోరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతికార్యకర్తకు భవిష్యత్ లో తగినగుర్తింపు, అవకా శాలు కల్పిస్తామనినారా లోకేష్ హామీ ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతం, ప్రజల అభివృద్ధే లక్ష్యాలని ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి బోంగరం శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి రాజీనామా

బలగం టీవీ, తంగళ్లపల్లి:
కాంగ్రెస్ పార్టీకి నేరెళ్ల సింగిల్ విండో వైస్ చైర్మన్ బోంగరం శ్రీనివాస్‌రెడ్డి, బోంగరం జనార్దన్‌రెడ్డి రాజీనామా చేశారు. ఈ మేరకు మంగళవారం తమ రాజీనామా లేఖను విడుదల చేశారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన తాము కొన్ని అనివార్య కారణాల వల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు



లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన సమయంలో తమకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సోదరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇన్నాళ్లుగా తమకు అండగా నిలిచి సహకరించిన ప్రతి ఒక్కరి సహకారాన్ని ఎప్పటికీ మరువబోమని పేర్కొన్నారు. కాగా, బోంగరం శ్రీనివాస్‌రెడ్డి, బోంగరం జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# దుమాల హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు




ఎల్లారెడ్డిపేట బలగం టీవీ : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల హైస్కూల్‌లో మంగళవారం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్తయ్య, మండల పంచాయతీ అధికారి బి. గౌరీ శంకర్, దుమాల సర్పంచ్ శరవిందు పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, రుచితో పాటు వంటశాల పరిశుభ్రత, భోజనం తయారీ విధానం అంశాలను అధికారులు పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చూడాలని అధికారులు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో వారికి అందుతున్న సౌకర్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం నియామకం

**-21 మందితో నూతన కమిటీ ఏర్పాటు**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:
సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజ్‌తో కలిసి 21 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన కమిటీలో ఇద్దరు ఉపాధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు కార్యదర్శులు, తొమ్మిది మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులకు బాధ్యతలు



అప్పగించారు. ఉపాధ్యక్షులుగా శ్రీరాముల వెంకటేశం, బొప్ప దేవయ్య; ప్రధాన కార్యదర్శులుగా వెంగల అశోక్, గజబింకర్ జనార్ధన్, నీలి రవీందర్, నేదూరి లక్ష్మణ్ నియమి తులయ్యారు. కార్యదర్శులుగా కాసర్ల రాజు, ఎండీ అఫ్సా, కోడం నాగభూషణం, భైరగోని రమేష్, వన్నద్గుల రామ్, తాటికొండ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా అల్వాల సత్యనారాయణ, ఎ. మల్లేశం, వెల్గం రోజా, పల్లి తిరుపతి గౌడ్, బుక్య సుశీల, బాచు ప్రసాద్, అంజుమారా బేగం, కోడూరు దత్తు, జి. జయలక్ష్మిని నియమించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యులు పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గ సభ్యులకుకాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

# అనంతారం స్కూల్‌లో మొక్కలు నాటిన సర్పంచ్



బలగం, టీవీ ఇల్లంతకుంట
ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా ప్లాంటేషన్ కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోనెపల్లి లావణ్య వెంకటేశం పంచాయతీ కార్యదర్శి మారుతి ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ ఆశా వర్కర్ అంగన్వాడి టీచర్ సి ఎ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలి

● **కలెక్టర్ గరిమ అగ్రవాల్**





బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:
అడవుల విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు ఉన్న అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, పర్యావరణ పరి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని బాధ్యతగా సంరక్షించాలనిజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గంభీరావుపేట మండలం గోరంటాల బీట్ పరిధిలోని గజసింగవరం శివారులో వన మహోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా ప్లాంటేషన్ కార్యక్రమానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అడవుల సంరక్ష ణతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని తెలిపారు. అడవులు ఉంటేనే సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, అటవీ విస్తీర్ణం తగ్గిపోవడంతో వన్యప్రాణులు, పక్షుల మనుగడకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఆహారం, ఆవాసం కోసం వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయని, దీంతో పలు పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. జిల్లాలో మొక్కలు నాటే లక్ష్యం 8,65,200 కాగా, ఇప్పటి వరకు 6,89,212 మొక్కలు నాటి 79.66 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు . వన మహోత్సవంలో భాగంగా జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో ప్రతి ఇంటికి మూడు నుంచి ఐదు మొక్కలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. మునగ మొక్కలను ప్రతి ఇంటి వద్ద నాటాలని, మునగ ఆకులు, కాయలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, మార్కెట్‌కు, దుకాణాలకు వెళ్లేటప్పుడు బట్ట సంచులను తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి ఇంటిలో, శుభకార్యాలు, ఇతర కార్యక్రమాల్లో స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వినియోగించాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ అందించిన తడి, పొడి చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలని, చెత్తను ఇంటి వద్దే తడి, పొడిగా వేరు చేసి అందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమురిశెట్టి విజయ, సర్పంచ్ లతిక, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. భూ భారతి రీ సర్వే కచ్చితత్వంతో పూర్తి చేయాలి. భూ భారతి కింద చేపడుతున్న భూముల రీ సర్వేను పూర్తి కచ్చితత్వంతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లిలో రోవర్ యంత్రంతో కొనసాగుతున్న రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే యంత్రం ద్వారా భూముల వివరాలను ఎలా సేకరిస్తున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దు సర్వే పూర్తయిందని, ప్రస్తుతం ప్రభుత్వ భూముల సర్వే కొనసాగుతోందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రీ సర్వే పనులను వేగంగా, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే చేపట్టే ముందు గ్రామంలోని రైతులకు ముందస్తు సమాచారం అందించాలని, భూములకు సంబంధించిన వివరాలను పూర్తి కచ్చితత్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు.

**బోర్‌వెల్ రీచార్జ్ పనుల పరిశీలన..** గంభీరావుపేట మండలం గజసింగవరంలో గ్రామ బోర్‌వెల్ వద్ద చేపడుతున్న రీచార్జ్ నిర్మాణ పనులను కూడా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. గ్రామంలోని రైతులు, గృహ నిర్మాణదారులు బోర్‌వెల్ రీచార్జ్ పనులు చేపట్టేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, ఏడీ సర్వే శ్రీనివాస్, ఎంపీడీఓ రాజేందర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి**

విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన వసతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గంభీరావుపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఆమె మధ్యాహ్న భోజనం, స్టోర్ రూమ్, తరగతి గదులు, వసతి సౌకర్యాలను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, టాయిలెట్ల పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం అందించాలని, నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# దుమాల, ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీలలో ఘనంగా వన మహోత్సవం

● **పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు**

ఎల్లారెడ్డిపేట బలగం టీవీ
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల, ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీల పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటారు. వన మహోత్సవంలో భాగంగా దుమాల, ఎల్లారెడ్డిపేట గ్రామాల్లో అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. మొక్కలు నాటడంతోనే కార్యక్రమం పూర్తికాదని, నాటిన ప్రతి మొక్కను క్రమం తప్పకుండా సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు. ప్రస్తుత కాలంలో పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు చెట్ల పెంపకం ఎంతో కీలకమని అధికారులు పేర్కొన్నారు. చెట్లు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు



స్వచ్ఛమైన గాలిని అందిస్తాయని, భూగర్భ జలాల పరిరక్షణకు, వర్షపాతం సమతుల్యతకు, జీవ వైవిధ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో పచ్చదనం పెంచేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దుమాల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ శరవిందు పాల్గొని మొక్కలు నాటారు. అలాగే ఎల్లారెడ్డిపేట గ్రామంలో సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. రెండు గ్రామాల్లోనూ అధికారులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్తయ్య, మండల పంచాయతీ అధికారి బి. గౌరీ శంకర్, ఏపీడీ నరసింహులు, ఏపీవో కొమురయ్య పాల్గొన్నారు. అదేవిధంగా దుమాల, ఎల్లారెడ్డిపేట గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, సిబ్బంది, మహిళా ప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడంతో పాటు నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే గ్రామాలు మరింత ఆహ్లాదకరంగా మారడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. "మొక్క నాటడం ఒక బాధ్యత అయితే.. దానిని చెట్టుగా పెంచడం మనందరి బాధ్యత" అని పేర్కొంటూ, వన మహోత్సవాన్ని ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర పచ్చదనం ఉద్యమంగా కొనసాగించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు కోరారు.

# మంజూరైన డిగ్రీ కాలేజీని కాపాడుకుందాం

● **పార్టీలకు అతీతంగా కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం**



బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట, :
ఎల్లారెడ్డిపేట మండలానికి 2023లో మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కోల్పోకుండా కాపాడుకుంటామని ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ప్రతిజ్ఞ చేశారు. కళాశాలను ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లను వెంటనే చేపట్టి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో స్థానిక సర్పంచ్ ఎలగందుల నరసింహులు అధ్యక్షతన వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి సం ఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ప్రైవేట్ కళాశాలలకు అధిక మొత్తంలో ఫీజులు చెల్లించి దూర ప్రాంతాలకు పంపకుండా స్థానికంగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. కళాశాల ఎన్రోల్మెంట్ కోసం ప్రభుత్వానికి రూ. 1.50 లక్షలు చెల్లించాల్సి ఉందని, స్థానిక ప్రజాప్రతినిధులు, దాతల సహకారంతో ఆ మొత్తాన్ని సమకూర్చి కళాశాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం బీఏ, బీకాం కోర్సులను మంజూరు చేసిందని తెలిపారు. ప్రస్తుతం బీఏలో 20 మంది, బీకాంలో 11 మంది విద్యార్థులు చేరినట్లు వివరించారు. ఇప్పటికే ముగ్గురు డాక్టరేట్ పొందిన గెస్ట్ లెక్చరర్లు బోధిస్తున్నారని, మరో ముగ్గురు గెస్ట్ లెక్చరర్లను ప్రభుత్వం త్వరలో నియమించనుందని తెలిపారు.

**ప్రభుత్వ కళాశాలలో చేరితే మెరుగైన భవిష్యత్తు**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల దోస్తు కోఆర్డినేటర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ డిగ్రీ విద్యతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులను ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదివించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివిన ఎంతోమంది ప్రతిభతో ఉన్నత ఉద్యోగాలు సాధించారని గుర్తు చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన డిగ్రీ కళాశాలను పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలని, ఇందుకోసం ప్రత్యేకంగా కళాశాల అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు.

**తాత్కాలిక భవనంలో కళాశాల ఏర్పాటు**

సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దోమ్మాటి నరసయ్య, సర్పంచ్ ఎలగందుల నరసింహులు, ఏబీవీపీ నాయకుడు రంజిత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి తదితరులు మాట్లాడుతూ మంజూరైన డిగ్రీ కళాశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకుంటామని స్పష్టం చేశారు. శాశ్వత భవనం అందుబాటులోకి వచ్చే వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన ఉన్న మహిళా సంఘం భవనం, రైతు వేదిక లేదా వృద్ధాశ్రమంలో తాత్కాలికంగా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కళాశాల ఏర్పాటుకు అవసరమైన సౌకర్యాలను దాతల సహకారంతో సమకూర్చేందుకు నాయకులు ముందుకొచ్చారు. గెస్ట్ లెక్చరర్లకు, విద్యార్థులకు కుర్చీలు, బెంచీలు, ఫ్యాన్లు, కంప్యూటర్లు తదితర అవసరాలను సమకూర్చేందుకు హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డిపేట పంచాయతీ వార్డు సభ్యులు మూడు బీరువాలు, బండారి బాల్రెడ్డి ఒక ఫ్యాన్ అందించేందుకు అంగీకరించారు. డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం గురువారం వివిధ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కలిసి అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డిని కలిసి కళాశాల అభివృద్ధికి సహకరించాలని కోరాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సభేరా బేగం, వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గిరిధర్ రెడ్డి, చెన్ని బాబు, బండారి బాల్రెడ్డి, నంది కిషన్, స్వాంగ శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పందిలా శ్రీనివాస్ గౌడ్, బీపేట రాజ్‌కుమార్, జావేద్, ఇలియాస్ బాబా పాల్గొన్నారు.

# బొప్పాపూర్ ఆరోగ్య ఉపకేంద్రంలో డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట:
బొప్పాపూర్ ఆరోగ్య ఉపకేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉపకేంద్రాన్ని సందర్శించిన ఆమె వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న ఆరోగ్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సకాలంలో అందేలా సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్య పరీక్షలు, టీకాలు, కుటుంబ సంక్షేమ సేవలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, అవసరమైన మందుల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ నయం జహా తదితరులు పాల్గొన్నారు.



బలగం TV BALAGAM balagamtv100@gmail.com

# నేత్రదానం చేయండి.. మరొకరికి చూపు ఇవ్వండి..

- ఒకరి నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు
- డీఎంహెచ్‌వో డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్




బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:
మరణానంతరం నేత్రదానం చేసి చూపు కోల్పోయిన వారి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ పిలుపునిచ్చారు. జాతీయ అంధత్వం, దృష్టిలోపాల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహిస్తున్న 41వ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం సిరిసిల్లలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా సాధారణంగా ఇద్దరు చూపు కోల్పోయిన వారికి చూపు పునరుద్ధరణకు అవకాశం లభిస్తుందని అన్నారు . మరణించిన ఆరు నుంచి ఎనిమిది గంటల్లోపు నేత్రదానం చేయడం ద్వారా నేత్ర కణజాలాన్ని సేకరించే అవకాశం ఉంటుందన్నారు. నేత్రదానంతో మృతదేహ రూపంలో ఎలాంటి మార్పు ఉండదని అన్నారు .ప్రజల్లో నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నేత్రదానం కేవలం దానం మాత్రమే కాదని, మరణానంతరం కూడా మానవత్వాన్ని కొనసాగించే మహత్తర సేవ అని పేర్కొన్నారు.గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు మాట్లాడుతూ నేత్రదానానికి కుటుంబ సభ్యులు ముందుకు రావాలని కోరారు. రక్తపోటు, క్షయ, ఉబ్బసం ఉన్నవారు, కళ్లద్దాలు ఉపయోగించేవారు, కొన్ని కంటి శస్త్రచికిత్సలు చేయించుకున్న వారు కూడా వైద్యుల సూచన మేరకు నేత్రదానం చేయవచ్చని తెలిపారు. అర్హతను వైద్య నిపుణులు నిర్ణయిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తేజస్విని, జిల్లా అంధత్వ నివారణ కార్యక్రమ అధికారి డాక్టర్ నయంజహా, నేత్ర వైద్య సహాయకులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువులో వంగిన విద్యుత్ స్తంభాలు..

- అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలను సరిచేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి



బలగం టీవీ, తంగళ్ళపల్లి:
తంగళ్ళపల్లి మండలం కాస్బెకట్కూర్ పరిధిలోని చింతల్లపల్లె గ్రామానికి సరఫరా చేసే విద్యుత్ లైన్ సాయి చెరువు మధ్య నుంచి వెళ్తుండటంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులో ఉన్న మూడు విద్యుత్ స్తంభాలు ఇటీవల మట్టి తీయడంతో ఒకవైపు వా లి పో యి నా యి ని తెలిపారు.విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారిన విషయాన్ని సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్తంభాలు విరిగిపోతే చింతల్లపల్లె గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి వంగిన విద్యుత్ స్తంభాలను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బంధానకల్ గ్రామానికి రెగ్యులర్ ఏఈవో ను నియమించాలి



బలగం టీవీ,ముస్తాబాద్:
బంధానకల్ గ్రామానికి రెగ్యులర్ వ్యవసాయ విస్తరణ అధికారి ను వెంటనే నియమించాలని కోరుతూ జిల్లా వ్యవసాయ అధికారి , ఆత్మ కమిటీ చైర్మన్‌కు రైతులు వినతిపత్రం అందజేశారు.గ్రామానికి ప్రస్తుతం రెగ్యులర్ ఏఈవో లేకపోవడంతో వ్యవసాయ శాఖకు సంబంధించిన పనుల కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు నాయకుడు కస్తూరి కార్తీక్ రెడ్డి తెలిపారు. ఎరువులు, విత్తనాలు, పంటల వివరాలు, ప్రభుత్వ పథకాలు తదితర సేవలు సకాలంలో అందడంలో ఇబ్బం దులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే స్పందించి బంధానకల్ గ్రామానికి రెగ్యులర్ ఏఈవోను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ సభ్యుడు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, బంధానకల్ రైతులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొంపల్లి మహేష్ ఏకగ్రీవ ఎన్నిక..



బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:
రాజన్న సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు కొంపల్లి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిరిసిల్ల పట్టణంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడిగా కుమారస్వామి రాయనపట్ల, ప్రధాన కార్యదర్శిగా కర్రల రాజు, జనరల్ సెక్రటరీగా శ్రీగాద గణేష్, కోశాధికారిగా మహమ్మద్ షఫీ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా తెంబరవేణి శ్రీనివాస్, వేముల భాస్కర్, పులి మల్లేశం, వడ్లూరి సుదర్శన్, మేకర్తి శ్రీనివాస్, పుల్లూరి చందు, బూర్ల సతీష్, కూలేరి దీప్తి కుమార్, సిరివెల్లి నవీన్, గుంటుక రాజు, ఎం.డి. వాజిద్, జక్కుల రాజు, షావనపల్లి శంకర్, సాయి ప్రకాష్, దీకొండ అశోక్ తదితరులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కొంపల్లి మహేష్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అందరినీ కలుపుకుని ప్రెస్ క్లబ్‌ను ముందుకు

## వీర్నపల్లిలో 80 గ్రాముల గంజాయి పట్టివేత

### యువకుడి అరెస్ట్.. బైక్, మొబైల్ సీజ్




బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట :
గంజాయి విక్రయిస్తున్న ఓ యువకుడిని వీర్నపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి 80 గ్రాముల గంజాయితో పాటు మోటార్‌సైకిల్, మొబైల్ ఫోన్, ఆరు ఖాళీ పేపర్ రోల్స్‌ను స్వాధీనం చేసుకు న్నారు. ఎల్లారెడ్డిపేట సీఐ ఓ. వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం వీర్నపల్లి ఎస్ఐ వి. లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం పల్లె ప్రకృతి వనం వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించగా,ఈ సందర్భంగా చవాన్ విజయ్ కుమార్ (19)ను తనిఖీ చేయగా 80 గ్రాముల గంజాయి లభించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని, హీరో హోండా ప్యాషన్ ప్లస్ మోటార్‌సైకిల్, రెడ్‌మీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచామని అన్నారు.యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.గంజాయి పట్టివేతలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ వి. లక్ష్మణ్, పోలీసు సిబ్బందిని సీఐ వెంకటేష్ అభినందించారు.

## అక్రమ మద్యం తయారీపై ఎక్సైజ్ శాఖ దాడులు



### ఎక్సైజ్ అధికారుల అదుపులో ఆరుగురు

### 8మందిపై కేసుల నమోదు..

ఎల్లారెడ్డిపేట బలగం టీవీ
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు తండాల్లో అక్రమంగా మద్యం తయారీ, నిల్వ చేస్తున్న ప్రాంతాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. సిరిసిల్ల జిల్లా పరిధిలోని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్టీఎఫ్ హైదరాబాద్, ఎస్‌హెచ్‌ఓ ఎల్లారెడ్డిపేట, డీటీఎఫ్ సిరిసిల్ల, సిరిసిల్ల ఎక్సైజ్ సిబ్బంది కలిసి ఈ దాడులు చేపట్టారు. గోవింద్రావుపేట తండా, ఖమ్మంపేట తండా, బక్కిరెడ్డితండా, లైన్ తండా, నిమ్మపల్లి తండా తదితర ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో అక్రమ మద్యం తయారీకి వినియోగిస్తున్న ముడిసరుకు, పరికరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడుల్లో మొత్తం 8 కేసులు నమోదు చేసి, 6 మందిని అదుపులోకి తీసుకున్నారు. సుమారు 16 లీటర్ల అక్రమ మద్యం, 100 కిలోల మహువా పువ్వులు, 500లీటర్లకుపైగా బెల్లం పులియబెట్టిన మిశ్రమాన్ని స్వాధీనం చేసుకు న్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.అక్రమంగా మద్యం తయారు చేసి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అక్రమ మద్యం తయారీ, విక్రయా లకు సంబంధించినసమాచారం ఉంటేఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

## భావితరాల భవిష్యత్తు కోసమే వన మహోత్సవం, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్




బలగం టీవీ, బోయినిపల్లి:
భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ పిలుపు నిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సర్పంచ్ నల్లమోహన్‌తో కలిసి ఆయన మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రకృతి పరిరక్షణ, స్వచ్ఛమైన పర్యావరణాన్ని భావితరాలకు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిరంతర సహకారంతో బోయినిపల్లి ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. బోయినిపల్లి గ్రామాన్ని పచ్చని గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి వన మహోత్సవంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లమోహన్, ఏపీవో సబిత, కార్యదర్శి అనిల్, నాయకులు మెరుపుల జలంధర్, వాసాల శ్రీనివాస్, వార్డు సభ్యుడు దూస శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలోని ఇల్లు కూలి మహిళ మృతి

### మామిడిపల్లిలో విషాదం..

### ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసినా మంజూరు కాలేదని స్థానికుల ఆవేదన..



బలగం టీవీ, కోనరావుపేట:
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో బుధవారం ఉదయం విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మి (బుజ్జక్క) నివాసం ఉంటున్న పాత ఇల్లు ఒక్కసారిగా కూలిపోవడంతో శిథిలాల కింద చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికుల కథనం ప్రకారం.. లక్ష్మి కుటుంబం చాలాకాలంగా శిథిలావస్థకు చేరిన పాత ఇంట్లోనే జీవనం సాగిస్తోంది. ఇంటి పరిస్థితి ప్రమాదకరంగా మారినప్పటికీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొత్త ఇల్లు నిర్మించుకోలేక అదే ఇంట్లో నివసిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు.పేద కుటుంబానికి ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగానే ఇల్లు మంజూరై ఉంటే కుటుంబానికి సురక్షితమైన నివాసం లభించి, ఈ విషాదాన్ని నివారించే అవకాశం ఉండేదని వారు పేర్కొన్నారు.లక్ష్మి మృతితో ఆమె భర్త కమలాకర్, కుమారుడు పవన్, కుమార్తె రోహిణి తీవ్ర విషాదంలో మునిగిపోయారు. నిరుపేద కుటుంబానికి సురక్షితమైన ఇల్లు అందకపోవడం, చివరకు అదే పాత ఇల్లు ప్రాణాలను బలిగొనడం బాధాకరమని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సురక్షితమైన నివాసం కల్పించాలని గ్రామ స్థులు కోరారు. అలాగే మండలంలోని శిథిలావస్థలో ఉన్న ఇళ్లను అధికారులు గుర్తించి, ప్రమాదకర పరిస్థితుల్లో నివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇకపై ఫాస్టాగ్ నుంచే ట్రాఫిక్ చలాన్ కట్?




బలగం టీవీ, హైదరాబాద్:
ట్రాఫిక్ చలాన్ల వసూళ్లకు కొత్త విధానాన్ని అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచా రం. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులు నిర్ణీత గడువులోపు చలాన్ చెల్లించకపోతే, నేరుగా వారి ఫాస్టాగ్ ఖాతా నుంచి చలాన్ మొత్తాన్ని కట్ చేసే విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ విధానంలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్), నగర పరిధిలోని ప్రధాన రహదారులపై ఉన్న ఫాస్టాగ్ వ్యవస్థను ట్రాఫిక్ చలాన్ల వసూళ్లకు అనుసంధానం చేసే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు సమాచారం.అయితే ఈ విధానం అమల్లోకి వస్తే.. చలాన్ చెల్లించకుండా వాహనదారులు తప్పించుకునే అవకాశం తగ్గడంతో పాటు, పెండింగ్ చలాన్ల వసూళ్లు వేగవంతమయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ విధానంపై సంబంధిత విభాగాలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. పూర్తి స్థాయి నిర్ణయం, అమలు విధానంపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

## స్కిల్ ఇండియా కాంపిటీషన్స్‌కు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

### -63 నైపుణ్య విభాగాల్లో పోటీలు.. 16 నుంచి 21 ఏళ్ల వారికి అవకాశం

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:
యువతలోని నైపుణ్య ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న స్కిల్ ఇండియా కాంపిటీషన్స్ 2026--27కు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని ప్రభుత్వ ఐటీఐ ఏటీసీ ప్రిన్సిపాల్ ఎస్. కవిత ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఐటీఐ ఏటీసీ ప్రిన్సిపాల్ ఎస్. కవిత మాట్లాడుతూ ఈ పోటీల్లో 63 రకాల నైపుణ్య విభాగాల్లో అభ్యర్థులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. అర్హత కలిగిన 16 నుంచి 21 సంవత్సరాల వయస్సు గల యువత స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ ద్వారా ఉచితంగా నమోదు చేసుకోవాలని సూచించారు.మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకుని, ఓటీపీ ధ్రువీకరణ, ఆధార్ ఈ-కేవైసీ పూర్తి చేసిన అనంతరం డ్యాష్‌బోర్డ్‌లో ఇండియా స్కిల్ కాంపిటీషన్‌కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఐటీఐలు, కళాశాలలు, పాఠశాలల్లో శిక్షణ పొందిన విద్యార్థులు ఈ పోటీలకు అర్హులని పేర్కొన్నారు.


## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి..



### -సిరిసిల్ల చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సిరిసిల్ల చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి పిలుపునిచ్చారు. మంగళవారం సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో 8వ వార్డులో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సిరిసిల్ల చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ వర్షాకాలం మొక్కలు నాటేందుకు అనుకూలమైన సమయమని తెలిపారు. మున్సిపల్ నర్సరీల్లో పెంచిన మొక్కలను ప్రజలకు పంపిణీ చేస్తున్నామని, వాటిని బాధ్యతగా సంరక్షించాలని కోరారు. చెట్ల పెంపకంతో స్వచ్ఛమైన గాలి, పండ్లు తదితర ప్రయోజనాలు పొందడంతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, పుర ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం.. ఐదుగురు మృతి..




బలగం టీవీ, కోదాడ:
హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలో విజయవాడ వైపు వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, ముందు వెళ్తున్న కంటైనర్ డీసీఎంను వెనుక నుంచి ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు.